# పాకాలరావుభార్య జంపలమ్మ.

ముళ్లపూడి వెంకటసుబ్రహ్మణ్యం, కాకినాడ

పాకాలరావుది అసలుతూర్పు. జరుగుబాటు లేక భార్యతో కాపరాని కొచ్చేడు కాకినాడ బస్తీకి. అతనిపాకం రుచిచూచినవాళ్ళతన్ని నలుడు భీముడు అని పొగడక మానరు. భార్యనిలాంగదీసుకోవాలనే కోరిక అతనికి మెండు. చివరకు కుక్కయిపోతాడు. వట్టి చాతకానివాడు.

జంపలమ్మ పాకాలరావు భార్య, పొట్టిగా మొర్రిగా బుర్రిగా కళ్లు మిటకరిస్తూ రవిక లేని బుజాలమీద జారిపోయిన పైటకొంగు అస్తమానం సద్దుకుంటూ, పురుషులెవరైనా తన వంపు చూస్తే చాలనుకుంటూ వెకిలినవ్వు నవ్వుతూవుంటుంది. మొగుడంటే యిష్టం లేకపోయినా పైకి చాలా యిష్టంవున్నట్టు నటించి మొగుడికి నమ్మకంపుటిస్తుంది,

గంధర్వంది యానాందగ్గర పల్లెటూరు. చదువుకోసం జేరేడు కాకినాడబస్తీ. పొట్టకోసంట్యూషనులుచెబుతూ మేష్టరీకి ట్రియినింగు అవుతున్నాడు జంపలమ్మ ప్రియుడు. వుండడం జంపలమ్మవున్న యింట్లోనే.

గంధర్వంయేమూహూర్తాన్ని వచ్చాడోకాని రావుగారింటికి, రావుది అతనిది వక్కటేమాట. తరుచు రావు గంధార్వాన్ని తన గదిలోకి పిలిచి యేదో మాట్లాడుతుండేవాడు. ఒక్కొక్కప్పుడు పెళ్ళాంవుండగా పిలవడం కద్దు. ఒయ్యారంనడక చూచి జంపలమ్మమీద కన్నేసేడు గంధర్వం. రావు యింట్లో లేనప్పుడు జంపలమ్మతోటియీకబురు ఆకబురు చెప్పడం మొదలెట్టేడు. ఈవిధంగా మాటకలిపేసు. జంపలమ్మకి తనమీదవున్నట్టూ కనిపెట్టాడు. రావు వూళ్ళోవుండడంచేత సమయం దొరకడంలేదు.

అంతట రావుకి రాజమండ్రి పెళ్ళిబేరం తగిలింది. ఆరోజురాత్రి గదిలో వుండగా రావూ పెళ్ళాము.

రావు:—వూరెడుతున్నాను రేపు. వారంరోజులవుతుంది వచ్చేటప్పటికి. అవును గాని యిందాకా తమలపాకులు నవుల్తూ వీధిలో పచారు చేస్తూన్నావేం?

జంపలమ్మ:—మీకోసమే. ఒచ్చే వేళయిందని

రావు:—నాకోసమా? వీధిలోపచారు! యెన్నిసార్లు చెప్పానువద్దని, లం ............అని తిట్టుచూ మెల్లిగా ఒకగుద్దు వీపుపై గుద్దును.

జం:—అమ్మయ్యో. బాబోయ్. చచ్చాను అని యేడుస్తూ క్రింద పడుకొనును.

(కొంచం సేపయినతరువాత)

రావు:—ఏయి. నిద్దరా?

జం:—.........................

రావు:—నిన్నే. మాట్లాడవేం?

జం:—............. (లోనలో వీడిని కుక్కలాగజేసి బతిమాలించుకోవాలి)

పక్కలో కూర్చున్నాడు దగ్గరగా రావు.

దయ సంపాదించుకోవా లనుకున్నాడు. రెండు జాములయింది.

రావు:—నామీద కోపమా ? నేనేమిచేశాను?
నాకు కోపం ఎక్కువ ఒళ్లు తెలియలేదు.
నీకు నొప్పెట్టిందా ?

జం:—నేచస్తే మీకెందుకు బతుకుతే మీకెం దుకు చేసేది చేశాక కొట్టి చంపండి (బొల్లి యేడ్పు బుడబుడదీర్ఘాలుతీసును) యేంచేసేది లేక గెడ్డం పట్టుకున్నాడు రావు. బుద్ధివచ్చిం దన్నాడు. యింకెప్పుడు కొట్టేదిలేదన్నాడు. కాసులపేరు చేయిస్తానులే, అన్నాడు. తెగ బతిమాలించుకొని లేచింది జంపలమ్మ.

తెల్లారింది. ఎన్నో ఒప్పగింతలు ఒప్పగించి కొల్యానికి బండెక్కాడు రావు. సాయంత్రిం అయింది పాల్లెక్షళ్వలు జడేసుకుని శెంటుసానికో తల దువ్వుకొని, గ్లాస్కో చీర వాయిలు రవిక తొడుక్కొని, రెండుచేతులు పైకెత్తుకొని కీ నెలరుగుమీద స్తంభాన్ని ఆనుకొని నుంచుంది గంధర్వ కోసం ఎదురుచూస్తూ జంపలమ్మ. ఇంతట్లో స్కూలునుంచి వచ్చేశేడు గంధర్వం. జంపలమ్మబోకు చూశెటప్పటికి పదం పాడాలని బుద్ధేశింది.

"వారి జంపలమ్మ, వయ్యారి జంపలమ్మ,
వగలమారి జంపలమ్మ, ఒముద్దు జంపలమ్మ,
నాకియ్యి జంపలమ్మ"

పదం వినేటప్పటికి పరవశమయింది జంపలమ్మ. వీధితలుపు చటుక్కున వేసింది.

"ఓరోరి వన్నెకాడ, హొసయిన విలకాడ,
ముద్దుమీద ముద్దియ్యర,
సమయమిదే వేగరార"

అని మారుపదం పాడింది, యిద్దరికి కలిసిపోయింది తాంబూలం వేసికొన్నారు గదిలోను.

చెరిగినబొట్టు, రేగినజడ, నలిగినకోక, వాడిన పువ్వులు నిద్దర చాలని కళ్ళు నలుపుకుంటూ పొద్దెక్కినదని తొందరగా యింట్లో పనులుచేసుకుంది జంపలమ్మ. మెల్లాగో సాయంత్రిం పడేదాక కాలక్షేపం చేసింది. ఎప్పట్లాగ తాంబూలం వేసుకొంటున్నారు గదిలోను. అంతట వీధిగుమ్మం ఎవరో కొడుతూన్నట్టు చప్పుడయింది. ఎవరై యుందురు! రావుకొంతుకే. గంధర్వం గడగడ వణికేడు. భయపడవద్దని వీపుమీదచరిచి ధైర్యం చెప్పింది. చల్లగా అటకమీద కెక్కించింది పిరియుణ్ణి. ధైర్యంగా తలుపుతీసింది.

రావు:—యేంచేస్తూన్నావు? యింతసేపెందుకు తలుపుతియ్యడానికి ? ముందు చెప్పు ?

జం:—అంటువి స్తరిగుమ్మాలమీద వీధిలోనుంచి ఎగిరిపడింది. చూడలేకొక్కను. నూనితల రుద్దుకుంటున్నాను. తలతుడుచుకొని పొడి బట్ట కట్టుకొనివచ్చాటప్పటికాలశ్యంఅయింది

కూడా పట్టించుకొచ్చిన మామిడికాయలు, పళ్లలోను, మంచిపళ్లు పెళ్లానికిచ్చేడు కుళ్లుపళ్లు తానుతిన్నాడు. పెళ్లికూతురు తల్లి పెళ్లవకుండా అవతలుంది. పెళ్లడిపోయి తాను వచ్చేశానని చెప్పేడు.

జం:—సీతాకళ్యాణమండీ రాత్రి అందరు వెతుతున్నారండీ. ఎంతో బాగుందిటండీ. యేవండీ?

రావు—మనం వెడదాము.

జం:—మీ స్నేహితుడు గంధర్వం ?

రావు:—తీసుకెడదాము.

రావు జంపలమ్మ గంధర్వం బండెక్కి సినీమా కెళ్లుదురు. కళ్యాణం చూడడం అయింది. తిరిగీ యింటికివస్తూ దోవలో రావు తనస్నేహితునితో మాట్లాడి ఒక అరగంటలో వస్తానని చెప్పి ఆగిపోవును. ముందుగంధర్వం, జంపలమ్మ యింటికెళ్లి తలుపు గడేసుకొని గదిలో ప్రవేశింతురు. తన స్నేహితుడింట్లో లేకపోవడంవల్ల పదినిమిషములైనా అవకుండా యింటికొచ్చేశాడురావు తలుపు తియ్యమన్నాడు, యెల్లా తప్పించుకోవాలో జంపలమ్మ చెప్పండిమీరు? ఆపాటిని ధైర్యం తెచ్చుకుంది. కాళీసంచి మంచంకిందవుంది ఒకటి. అందులోదూరి కూచోనుందిగంధర్వాన్ని మొగుడికి తలుపుతీసింది. "యేవింతిఆలస్యంఅయిదేం" అన్నాడు మొగుడు. "యేమీలేదూ బట్ట విడిచి బట్టకట్టుకుంటున్నా అది ఆలస్యం" అంది, గదిలోకొచ్చేడు మంచంకింద ఆబస్తా యేవిటన్నాడు, మీరు యిందాక తెచ్చిన మామిడికాయలంది. కాబోలనుకున్నాడు మొగుడు నీతికి కట్టడాల కాసి, యెవరాపగలరు ఆడదితెలివుకుంటే? స్త్రీ దోషతప్పులకు కారకులు యెవరు? స్త్రీయా? పురుషుడా?

---

# ఆచార్యులవారి హరిశ్చంద్రుడు.

జె. యస్. రావు.

సాధారణముగానవనాగరికతాప్రపంచకమున పురాతన నాటకములు అనగా హరిశ్చంద్ర, చిత్రనళీయము మున్నగు చరిత్రాత్మక నాటకములు ప్రదర్శించువారు అరుదు. అట్టి అల్పసంఖ్యాకులు సయితము ఈనాటకముల పలుమారు ప్రదర్శింపక అప్పుడప్పుడు ప్రదర్శించు చున్నారు. అట్టి చరిత్రాత్మక నాటకములు కష్టతరములని భావించిరో, ప్రాచీనములని విసర్జించిరో? హావభావముల వెల్లడించుటకు సాధనము అభినయము. అది నాలుగు విధములు (1) సాత్వికము. (Postures and Personality) (2) ఆంగికము. (Gestures and Features) (3) వాచికము. (Speech) (4) ఆహార్యము. (makeup) వీనిలోనేది తక్కువ అయినను రక్తినున్న. ప్రాచీన నాటకములు ఈనాలుగు లక్షణములతో నిండియున్నవి. ఇప్పటినటకులకు జుట్టువద్దనుంచిఅనువే ఒకటివుంటే రెండవది వుండదు. గనుకనే కష్టతమములని ఎంచి పురాతన నాటకములను విడిచిపెట్టు చున్నారని ఊహించుట కవకాశములు మెండుగా నున్నవి.

చరిత్రాత్మక నాటకములలో ఒకటగు హరిశ్చంద్ర నాటకమును శ్రీయుత ఆచార్యులవారు ప్రదర్శించుచున్నారు. ఇట్టి గొప్పనాటకమును ప్రదర్శించుటకు వీరు సాహసించినందున పొగడ